## మఖ నక్షత్రము

మఖ నక్షత్రము 4 పాదములు సింహ రాశియందు 0 భాగల నుంచి 13 భాగల 20 లిప్తల వరకు ఉండును.

మొదటి పాదము 0. 00 నుంచి 3. 20 - మా

రెండవ పాదము 3. 20 నుంచి 6. 40 - మీ

మూడవ పాదము 6. 40 నుంచి 10. 00 - మూ

నాలుగవ పాదము 10. 00 నుంచి 13. 20 - మే

1. జనన సమయమున దశాధిపతి : కేతు దశ 7 సంవత్సరములు
2. నక్షత్ర రాష్యాధిపతి : రవి
3. నక్షత్ర గణము : రాక్షస గణము
4. నాడి : అంత్య నాడి
5. యోని : మూషిక
6. రజ్జు: కటి
7. నక్షత్రము: అపసవ్య
8. జాతి : స్త్రీ
9. ప్రవృత్తి : తామస
10. స్థితి శ్లేష్మ
11. జప సంఖ్య : 7, 000
12. నవధాన్యాలు: ఉలవలు
13. ముఖము: అదో
14. ఇష్ట దేవత: గణపతి
15. అదృష్ట నక్షత్రము: భరణి
16. వ్యతిరేక నక్షత్రము: పూర్వాభాద్ర
17. వేద నక్షత్రము: విశాఖ, రేవతి

దరించ వలసిన దైవాంశ రుద్రాక్ష: నవముఖి

18. వృక్షము: మర్రి

sakalapoojalu

19. పక్షి : పెద్ద పక్షి

20. అదృష్ట దిశ తూర్పు

21. అదృష్ట వారము: మంగళవారము

22. అదృష్ట రంగు: ఎరుపు

23. ఉంగరపు రాయి : కెంపు

24. వర్ణం క్షత్రియ

25. అనుకూల నక్షత్రములు: భరణి, రోహిణి, ఆరుద్ర, పుబ్బ, స్వాతి, శ్రవణ, శతభిష

26. ప్రతికూల నక్షత్రములు: పుష్యమి, ఆశ్లేష ఉత్తర, అనూరాధ, జ్యేష్ట పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి

## మఖ నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు, స్వభావములు

మొదటి పాదమునందు పురుష లేదా స్త్రీ జనమైన యెడల ఆశిశువునకు మరియు తండ్రికి దోషము, నక్షత్రము ప్రారంభమైన మొదటి 48 నిమిషములలో ఏ శిశువు జన్మించినను ఆ శిశువునకు దోషము 9 నెలల వరకు ఉండును. తృతీయ పాదమందు పుత్ర లేదా పుత్రికైన తల్లి, తండ్రికి దోషము, కావున హొమ శాంతి జరిపించా వలెను . ద్వితీయ, చతుర్ధ పాదములలో ఎ శిశువు జన్మించినను దోషము లేదు, అయినాను సామాన్య శాంతి చేయించిన శుభము. ఈ నక్షత్రము నందు జన్మించిన వారు స్థిర బుద్ధి కలిగి వుందురు, ప్రాపంచిక విషయ వాంచలు కలిగి భోగభాగ్యములు ఉండును, అయినాను దేవా పిత్రు భక్తి కలిగిన వారై యుందురు. ఇతరుల మనోభావములను సులువుగా గ్రహింతురు, వీరికి పర ధనాపేక్ష ఎక్కువ, చాలా మంది చర్మ వ్యాధితో బాధ పడుచుందురు , స్వతంత్ర భావములు కలిగి జీవిత భాగస్వామితో ఎప్పుడు తగవులాడుతూ వుందురు, కుటుంబమునకు విరోధులు, జీవితములో అనుకోని మార్పులు ఆకస్మికముగా జరుగును, పొదుపరులు వృత్తి యందు ఆందోళన కలిగి యుందురు, అర్హతకు కలిగిన హొదాను పొందలేరు, వీరి మనస్సున కల్మషము ఉండదు , అయినాను వీరు శాంతి కలిగి ఉందురు , అదృష్ట వంతులు. ఆధ్యాత్మిక చింతనలు అధికము. కెతువు ఆధిపత్యము, రాక్షస గనముల చేరిక కారణముగా పట్టుదల ప్రతీకారము వంటివి అధికము. ప్రతి విషయములో జాగ్రత్త వహిమ్చదము వలన ఇ నక్షత్ర జాతకులు సరి అయిన నిర్నయము చెయ లేరు. పొదుపు చేసే గునము ఉంటుంది. జీవితంలో అబద్రతా భావము అధికము. ఈ నక్షత్రాధిపతి సూర్యుడు కావడము వలన ఈ రాశి వారికి ఆధిపత్య గుణము అధికము. ఎవరికీ తలవంచని

మనతత్వము వలన పై అధికారులతో ఇబ్బందులు ఎదుర్కొటారు. అధికారిగా రాణిస్తారుకాని కింది ఉద్యోగుల నిరసనకు గురి ఔతారు. ఇతరులకు ఎప్పుడూ మంచి నూరి పోస్తుంటారు ఈ కారణంగా హేళనకు గురి ఔతారు. ఆపద వచ్చే ముందు జాగ్రత్తలు చెప్తారుకాని ఆపద వచ్చినప్పుడు ఆదుకునే స్థితిలో ఉండరు. తనకు సంబంధించిన చిన్న వస్తువులను సైతము భద్రము చేస్తారు వాటిని ఎవరిని ముట్టనివ్వరు. వీరి వద్ద సామాను ఎన్ని సంవత్సరాలైనా కొత్తవిగా ఉంటాయి. నిర్వహణలో నిపుణత కలిగి ఉంటారు. ఉదయము నుండి రాత్రి వరకు శ్రమిస్తారుకాని నిద్ర లెమిని సహించరు. సహన గునము తక్కువ. తన వారి మంచి గురించి మరొకరి చేత చెప్పించుకోరు. అన్యాయార్జితము స్వీకరించరు. జరిగిన వాటిని మరవక తలచి తలచి బాధపదతారు. లోటు లేని జీవితము జరిగిపోతున్నా ఉన్న దానితో తృప్తిచెందరు. మంచి మనుషులుగా పేరు తెచ్చుకుంటారు. సంతాన యోగము, గృహొపయొగము, ఆర్ధిక యోగము, విదేశీయాన యోగము కలసి వస్తాయి ఈ మఖ నక్షత్రము నందు జన్మించిన వదూవరులకు పార్శ్వ నాడియైనను దోషము లేదు, మఖ యందు జన్మించిన స్త్రీకివిశాఖ, రేవతి నక్షత్రము లందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు, మఖ నక్షత్రము నందు జన్మించిన వదూవరులకు వివాహము చేయవచ్చు.